# అక్రమంగా తరలిస్తున్న కలప లారీ పట్టివేత


**ధారూర్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** అక్రమంగా తరలిస్తున్న కలపను పట్టుకున్నట్లు ధారూర్ ఎస్ఐ వేణుగోపాల్‌గౌడ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని కోట్‌పల్లి చౌరస్తా వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా తాండూర్ వైపు నుంచి అనుమానాస్పదంగా లారీ రావడాన్ని గమనించిన పోలీసులు తనిఖీ చేయగా కలప తరలిస్తున్నట్లు గుర్తించారు. వాటికి సంబంధించి ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో కలపను స్వాధీనం చేస్తున్నారు. లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



లారీని పట్టుకున్న ఎస్సై వేణుగోపాల్

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి24,ప్రభాతవార్త :** హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట్ 1వ తరగతి ప్రవేశం కోసం అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులు వికారాబాద్ జిల్లాకు చెందిన వారై ఉండాలని మరియు ఒక కుటుంబంలో ఒక విద్యార్థికి మాత్రమే ప్రవేశం కల్పించడం జరుగుతుందని తెలియజేశారు.జిల్లాకు మొత్తం 2 సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు.గ్రామీణ షెడ్యూల్డ్ కులాల వారి వార్షిక ఆదాయం 1.50 లక్షలు,పట్టణ ప్రాంతాల వారి వార్షిక ఆదాయం 2 లక్షలకు మించకుండా ఉండాలని అన్నారు. విద్యార్థులు 1-03-2017 నుండి 31-5-2018 మధ్యన జన్మించిన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. దరఖాస్తు ఫారాలు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం రూమ్ నెంబర్ ఎఫ్-10 వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో పొందగలరు పూర్తి చేయబడిన నిర్ణీత దరఖాస్తు ఫారం మార్చి 12లోపు ధ్రువపత్రములతో సమర్పించాలని కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.పూర్తి వివరాలకు 9573859268 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.



పెన్షనర్స్‌కు తన జీతం చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తదితరులు

## ఎమ్మెల్యే మొదటి జీతం పెన్షనర్స్‌కు అందజేత

**షాద్‌నగర్, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త) :** ఎమ్మెల్యేగా మొదటి జీతం పొందిన వెంటనే పెన్షనర్స్‌కు అందజేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తను ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన మొదటి నెల జీతం రూ. 1.50వేల చెక్కును పెన్షనర్స్ సంఘం నాయకులు సరాపు జగదీశ్వర్, రామారావు, జనార్ధన్ తదితరులతో కలిసి పెన్షనర్స్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎమ్మెల్యేగా గెలుపొందిన తరువాత పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో తనకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారని, ఆ సందర్భంగా వారి కష్టసుఖాలు తెలుసుకున్నాని, ఆ సమయంలో వారికి ఎమ్మెల్యేగా తన మొదటి నెల జీతం వారికి ఇస్తానని హామీ ఇవ్వడం జరిగిందని, అందులో భాగంగానే నేడు వారికి రూ. 1.50వేల చెక్కును అందజేయడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో సహితం పెన్షనర్స్‌కు అండగా నిలుస్తామని ఆయన తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే తన జీతాన్ని అందించడం చాలా సంతోషంగా ఉందని పెన్షనర్స్ సంఘం నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, పెన్షనర్స్ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్..కలప తరలిస్తున్న డిసిఎం పట్టివేత



అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్న పోలీసులు

**బొంరాస్‌పేట్, ఫిబ్రవరి24, ప్రభాతవార్త :** అక్రమంగా ఇసుక, కలపను తరలిస్తున్న ట్రాక్టర్,డిసిఎంను పట్టుకోవడం జరిగిందని బొంరాస్‌పేట్ ఎస్ఐ రహూఫ్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం శనివారం రాత్రి బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని లక్ష్మిఫ్యూయల్ పెట్రోల్‌పంపు దగ్గర ఎలాంటి అనుమతులు లేకుండా కలపను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తి ఎండి నసీర్‌ఖాన్ డిసిఎం నంబర్ టీఎస్ 12 యుసీ 8278 ను పట్టుకోవడం జరిగిందన్నారు.దుద్యాల్ మండలం లగచర్ల గ్రామంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ట్రాక్టర్‌లో ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్ నంబర్ టీఎస్ 34 టీ 5295 పట్లవత్ విజయ్ అనే వ్యక్తిని తమసిబ్బందితో కలిసి పట్టుకోని పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగిందని డిసిఎం,ట్రాక్టర్‌పై కేసు నమోదు చేయడం జరిగిం దని ఎస్ఐ రహూఫ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కోదండరాంను కలిసిన లక్ష్మారెడ్డి



ఎమ్మెల్సీ కోదండరాంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న లక్ష్మారెడ్డి

**ఘట్‌కేసర్, ఫి బ్రవరి 24, ప్రభాతవార్త:** శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాంను శనివారం టీజేఎస్‌పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు మారం లక్ష్మారెడ్డి కలిశారు. టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోదండరాం ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నిక కాగా ఆయన నివాసానికి వెళ్లిన లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఘట్‌కేసర్ పట్టణానికి చెందిన లక్ష్మారెడ్డి ఇటీవల మోకాళ్లకు శస్త్ర చికిత్స చేయించుకొని పూర్తిగా కొలుకోవడంతో కోదండరాంను కలిసి వచ్చారు. ఈసందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఘట్‌కేసర్ మున్సిపల్ అభివృద్ధి, ఆర్ఓబీ నిర్మాణ ప్రగతి, టీజేఎస్ పార్టీ పటిష్టతపై ఆయన చర్చించారు.

## బైక్‌పై వెళ్లి సమస్యను తెలుసుకున్న ఎమ్మెల్యే

**యాలాల ఫిబ్రవరి 24,ప్రభాతవార్త :** వివిధ అభివృద్ధి పనుల శంకు స్థాపన,ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం తాండూరు ఎమ్మెల్యేమనోహర్‌రెడ్డి యాలాల మండలంలో విశ్వనాథ్‌పూర్ గ్రామంలో మో టారుబైక్‌పై వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకున్నాడు.గ్రామ శివారు లోని శివాలయానికి దారి లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని గ్రామానికి చెందిన ప్రజలు,శివభక్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.దీంతో స్పందించిన ఎమ్మెల్యే గ్రామం నుంచి మోటారు బైక్‌పై శివాలయం వరకు వెళ్లి రోడ్డును పరిశీలించారు.రోడ్డు నిర్మాణానికి గాను వెంటనే నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# ఆరోగ్యం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో దామోదర్



ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

**షాబాద్ ఫిబ్రవరి24,ప్రభాతవార్త :** ఆరోగ్యం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో దామోదర్ అన్నారు.శనివారం షాబాద్ మండల కేంద్రంలో ఇందూస్ ఇంటర్‌నేషనల్ స్కూల్ వారి సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.పేదలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.షుగర్, బిపి,థైరాడ్,క్యాన్సర్,కిడ్నీ తదితర వైద్య పరీక్షలు చేశారు.గ్రామానికి చెందిన 200మందికి పైగా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఇందూస్ ఇంటర్ నేషనల్ స్కూల్ 50 మంది విద్యార్థులకు వైద్యంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు కార్పొరేట్ ఆసుపత్రులు తమవంతు సహకారం అందించేందుకు కృషి చేయాలన్నారు.మన శరీరంలోని అన్ని అవయవాలను జాగ్రత్తగా కాపాడుకున్నప్పుడే ఆరోగ్యంగా ఎక్కువ కాలం జీవిస్తామన్నారు.మానవ సేవయే మాధవ సేవగా భావించి స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు వీలైనంత మేరకు ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు.ఇందూస్ పాఠశాల ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేసినందుకు వారికి దన్యవాదాలు తెలిపారు.ఇలాంటి అవకాశాలు గ్రామీణ ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రీనివాస్‌లు, సిహెచ్‌వో గోపాల్ రెడ్డి,వైద్య సిబ్బంది,శ్యాం, శంకర్,గోపాల్ శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి
### పరీక్షలు మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు..

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** 10వ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధితశాఖ అధికారులు అన్ని చర్యతు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి పదవ తరగతి పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అదికారులతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పరీక్షలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలని సూచించారు. పదవ తరగతి పరీక్షలు మార్చి 18 నుంచి ఏప్రిల్ 2వ తేది వరకు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పదత తరగతి పరీక్షలకు సంబంధిత జిల్లాలో237 పరీక్ష కేంద్రాల్లో 50,946 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ప్రశ్నాపత్రాలను భద్రపరిచేందుకు 37 పోలీస్ స్టేషన్లు గుర్తించడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్,వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు ఆశా వర్కర్ ఎఎన్ఎంలను, సిబ్బంది నియమించాలని వైద్యాదికారికి సూచించారు. అదేవిధంగా ఫర్నిచర్, త్రాగు నీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు,ఫ్యాన్లు ఉండే విదంగా ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష సమయాలను దృష్టిలో పెట్టుకుని బస్సులను నడిపించాలని ఆర్టీసి అధికారులకు తెలిపారు.పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేరాలన్నారు. పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఎప్పటికప్పుడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసేందుకు వీలుగా ఫ్లైయింగ్ స్క్వాడ్,సిట్టింగ్ స్క్వాడ్లను నియమింతచడం జరిగిందన్నారు.అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమీఓ సమావేశంలో డీఐఈఓ శ్రీదేవి, జిల్లా విద్యాశాఖ అదికారి సుశీందర్‌రావు, పోలీసు అధికారులు, ఆరోగ్య శాఖ అధికారులు, ఆర్టీసి అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు

### -మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

**కొడంగల్,ఫిబ్రవరి 24ప్రభాతవార్త**

చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి అన్నారు.కొడంగల్ పట్టణంలోని మహాత్మా జ్యోతిభాపూలే బీసీ గురుకుల పాఠశాలలో శనివారం వార్శికోత్సవ వేడుకలు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి మాట్లాడుతు విద్యార్థులు భివిష్యత్తులో ఉన్నత స్ధానాలకు చేరుకోవాలంటే వారికి చదువు ఒక్కటే కారణమన్నారు.పాఠశాలలో ఉపాధ్యాయులు భోధించే పాఠాలను విద్యార్థులు శ్రద్దగా వింటూ బాగా చదువుకొని తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,పాఠశాల,మన ప్రాంతానికి మంచి పేరు తీసుకు రావాలని అన్నారు.ముందుగా విద్యార్థులు తల్లిదండ్రులకు పాదపూజ చేశారు. అంతకుముందు పాఠశాలలో ప్రిన్సిపాల్,ఉపాద్యాయ బృంధం మాజీ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల సాంస్రృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.కార్య క్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ యం. శంకర్‌బాబు,ఉపాద్యాయ బృంధం,విద్యార్థులు పాల్గొన్నారు.




కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

# ఎల్లమ్మ జాతర ఉత్సవాల్లో కాడెద్దులతో ఊరేగింపు

**కొడంగల్, ఫిబ్రవరి 24ప్రభాతవార్త**

ఎల్లమ్మ తల్లీ పిల్లపాపలను చల్లంగా చూస్తు వచ్చే సంవత్సరం సాగు చేసే పంటల్లో మంచి దిగుబడులు వచ్చేలా ఆశీర్వదించాలని కోరుతూ రైతులు కాడెద్దులతో బండ్ల ప్రదక్షిణలు నిర్వహించారు.ప్రజలు ఆరాద్యదైవంగా భావించే బండల ఎల్లమ్మ దేవత జాతర ఉత్సవాల్లో రెండవ రోజు శనివారం పట్టణానికి చెందిన రైతులు పోటీపడి కాడెద్దులతో ఊరేగింపుగా చేరుకొని ఆలయం చుట్టు ప్రదక్షణలు చేశారు.జాతరలో ఎద్దులతో ప్రదక్షిణలు చేస్తే ఎల్లమ్మతల్లీ దీవెనలతో పంటలు బాగా పండుతాయని ఈ ప్రాంత రైతుల ప్రగాఢ విశ్వాసం.ప్రతి సంవత్సరం మాదిరిగానే సాంప్రదాయబద్దంగా ఉదయాన్నే ఎద్దులను శుబ్రపరిచి రంగులను వేసి వస్త్రాలతో ప్రత్యేక అలంకరణలు చేసి పోటాపోటీగా కాడెద్దులను డప్పులతో పట్టణంలో ఊరేగిస్తు దేవాలయం చుట్టు ప్రదక్షణలు చేశారు.ఇందుకుగాను దేవాలయ కమిటీ నిర్వహకులు రామకృష్ణారెడ్డి, అచ్యుతారెడ్డి తదితరులు ఏర్పాట్లతో పాటు జాతర ఉత్సవాలను పర్యవేక్షించారు. గ్రామదేవతగా పేరొందిన ఎల్లమ్మ జాతర ఉత్సవాలకు రెండవ రోజు కూడ వివిధ గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. మూడు రోజుల పాటు కొనసాగే జాతర ఉత్సవాల్లో రోజు ఓ కార్యక్రమంతో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు వివరించారు.జాతర ఉత్సవాల్లో శాంతిభద్రల పరిరక్షణకు పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేశారు.



కాడెద్దులతో ఊరేగింపు నిర్వహిస్తున్న రైతులు



పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న ఆర్ఐ

# విధులకు ఆటంకం కల్గించిన వ్యక్తులపై చర్య తీసుకోవాలి

### పోలీస్‌స్టేషన్‌లో ఆర్ఐ ఫిర్యాదు

**కొడంగల్,ఫిబ్రవరి 24ప్రభాతవార్త**

విధులకు అటంకం కల్గించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కొడంగల్ మండల రెవెన్యూ అధికారి (ఆర్ఐ) శృతి శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనకు సంభందించి ఆర్ఐ కథనం మేరకు..తహశీల్దార్ విజయ్‌కుమార్ ఆదేశాల మేరకు ఆర్ఐలు శృతి,రాఘవేందర్‌రావు,రికార్డు అసిస్టేంట్ ప్రవీణ్‌కుమార్‌లు శనివారం మండల పరిధిలోని అప్పాయిపల్లి శివారులోని సర్వే నెంబర్ 19(ప్రభుత్వ భూమి)లో రైతులు వారి భూమిని ప్రభుత్వ అవసరాల ఇవ్వడానికి అంగీకార పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.ఈ క్రమంలో సదరు భూమిని చూసేందుకు వెళ్ళడం జరిగిందన్నారు.అదే సమయంలో అప్పియిపల్లి గ్రామానికి చెందిన ఎర్రన్‌పల్లి శ్రీనివాస్,అతడి సోదరుడు అమృతప్పలు తమ దగ్గరకు వచ్చి తమను అడ్డగించి నానా దుర్భాషలాడుతు చంపుతామంటూ బెదిరించి తమ విధులకు అటంకం కల్పించడం జరిగిందన్నారు.అంతేగాక తమతో పాటు వచ్చిన రికార్డ్ అసిస్టేంట్ ప్రవీణ్‌కుమార్‌పై దాడికి పాల్పడడంతోపాటు అక్కడే ఉన్న కర్రలతో తమపై దాడి చేయడానికి ప్రయత్నించగా తాము తప్పించుకోవడం జరిగిందని తెలిపారు.దాడిలో రికార్డ్ అసిస్టేంట్ ద్విచక్ర వాహనం పాక్షికంగా ద్వంసం కావడం జరిగిందన్నారు.తమ విధులకు అటంకం కల్గిస్తు తమపై దాడికి ప్రయత్నించిన వ్యక్తులపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని ఎస్సైకు అందించిన ఫిర్యాదులో ఆర్ఐ పేర్కొన్నారు.



మిల్లర్ల యాజమానులతో సమీక్ష నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

## ప్రభుత్వ గడువులోగా సిఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి24,ప్రభాతవార్త :** ప్రభుత్వ నిర్ధేశించిన గడువు ఈనెల 29లోగా సిఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేయనట్లయితే రైస్ మిల్లర్లపై చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ హెచ్చరించారు.శనివారం కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల అధికారులతో సిఎంఆర్ పెండింగ్ ఉన్న మిల్లర్ల యజమానులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...ఖరీఫ్,రబీ 2022-23 సంవత్సరానికి సంబంధించి రైతల నుండి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వేగవంతంగా మిల్లింగ్ చేసి నెలాఖరులోగా నిర్ధేశిత కోటాను భారత ఆహార సంస్థకు చేరవేయాలని మిల్లర్లకు సూచించారు.నిబంధనలను ఉల్లంఘించే రైస్ మిల్లర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. సిఎంఆర్ కేటాయింపుల్లో నెలలు గడుస్తున్న మిల్లర్లు అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని ఆయన మండిపడ్డారు.జాప్యాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందని ,మిల్లర్ల అలసత్వాన్ని ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు. సిఎంఆర్ కేటాయింపులపై మిల్లర్లతో ఆయన కూలంకుశంగా చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్ ,పౌరసరఫరాల మేనేజర్ సుగుణ,రైస్ మిల్లర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాలేశ్వర్ గుప్తా,పౌర సరఫరాల డిప్యూటీ తహసీల్దారులు,మిల్లర్లు,తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా స్థాయి అధికారుల బదిలీలు..నూతన అధికారులు వీరే..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లాలోని కలెక్టరేట్‌లో పలువురు జిల్లా స్థాయి అధికారులు బదిలీలు కాగ వారి స్థానంలో మరి కొందరు అధికారులు విచ్చేసి బాధ్యతలు స్వీకరించారు. మేడ్చల్ జిల్లా డిఆర్‌డిఒగా (డిఆర్‌డిఎ) ఎం. సాంబశివరావు బదిలీపై వచ్చి ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఆయన రాష్ట్ర గిరిజన కోఆపరేటీవ్ కార్పోరేషన్‌లో డిజిఎంగ విధులు నిర్వహించి మేడ్చల్ జిల్లా డిఆర్‌డిఓగా బదిలీపై విచ్చేసి బాధ్యతలు స్వీకరించారు. అయితే మేడ్చల్ జిల్లా డిఆర్‌డిఓగా విధులు నిర్వహించిన కె.పద్మజారాణి కామారెడ్డి జిల్లా డిఆర్‌డిఓగా బదిలీపై ఆమె వెళ్లారు. జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) రమణమూర్తి వనపర్తి జిల్లా డిపిఓగా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో ములుగు జిల్లా డిపిఓ వెంకయ్య మేడ్చల్ జిల్లా డిపిఓగా నియమితులయ్యారు. ఆయన రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరిస్తారని అధికారుల నుంచి సమాచారం. అదే విధంగ మేడ్చల్ డిఎల్‌పిఓ స్మిత రాజేంద్రనగర్‌లోని టిఎస్ఐటిసికి బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో మేడ్చల్ డిఎల్‌పిఓగా సాంబిరెడ్డి బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించటం జరిగింది. మేడ్చల్ జిల్లా డిపిఆర్ఓ/అదనపు పిఆర్ఓ కిరణ్‌కుమార్ నాగర్‌కర్నూల్ జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో హైదరాబాద్ ఆఫీస్ నుంచి మేడ్చల్ జిల్లా డిపిఆర్ఓ/అదనపు పిఆర్ఓగ అరుంధతి బదిలీపై వచ్చి ఇటీవలనే బాధ్యతలు తీసుకోవటం జరిగింది.

## మహిళలకు ఉపాధి కల్పించటానికి కొత్త యూనిట్స్ ఏర్పాటుకు ప్రణాళికలు

### కూలీలకు ఉపాధిహామీ పని కల్పించటానికి ఏర్పాట్లు

### మేడ్చల్ జిల్లా డిఆర్‌డిఓ ఎం.సాంబశివరావు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

మహిళలకు ఉపాధి కల్పించటానికి కొత్త యూనిట్స్ ఏర్పాటుకు ప్రణాళికలు చేపట్టనున్నట్లు మేడ్చల్ జిల్లా నూతన డిఆర్‌డిఓ ఎం.సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం మేడ్చల్ కలెక్టరేట్‌లోని డిఆర్ డిఎ కార్యాలయంలో డిఆర్‌డిఓ ఎం.సాంబశివరావు మాట్లాడుతూ మహిళా సాధికంతకు, ఉపాధి కల్పించటానికి కొత్తగా యూనిట్స్ ఏర్పాటు చేయా లని భావిస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలకు రుణాలు సాధికారతకు స్వయం ఉపాధితో పాటు యూనిట్స్ ఏర్పాటు చేస్తూ ఉపాధి కల్పించటానికి కూడ కృషి జరుగుతుందన్నారు. అదే విధంగ ఎన్ఆర్ఇజిఎస్ కింద ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు పనికల్పించటానికి తగు చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతం తక్కువగ ఉన్నందున 350మంది కూలీలు పనులు చేస్తూ ఉన్నారని ఈ వారంలో కూలీ పనులు చేస్తున్న వారు 457మంది వరకు కూలీలు చేరి ఉపాధి హామీ పనులు చేస్తున్నారని అన్నారు. అదే విధంగ మహిళా సంఘాలలో మహిళలకు కొత్తగ బట్టలు కుట్టటానికి విద్యార్థులకు యూనిఫామ్స్ అందించటానికి కుట్టుమిషన్ సెంటర్‌లను పరిశీలిస్తున్నట్లు, కొత్త యూనిట్స్ ఏర్పాటు చేసి ఉపాధి కల్పించటానికి కేంద్రాలను పరిశీలిస్తున్నామని డిఆర్‌డిఓ సాంబశివరావు పేర్కొన్నారు. జిల్లాలోని ఐదు మండలాల్లో ఉపాధి హామీ పనులు కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని మండలాల ఎంపిడిఓల సంబంధిత అధికారుల సహకారంతో మహిళా సంఘాలకు స్వయం ఉపాధి, యూనిట్స్ ఏర్పాటు చేసి ఉపాధి కల్పనకు కూడ యోచిస్తున్నట్లు డిఆర్‌డిఓ ఎం,సాంబశివరావు తెలిపారు.

## ఎల్కగూడలో జ్యోతిర్లింగ మహాపడిపూజ

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 24,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఎల్కగూడ గ్రామంలో శనివారం ద్వాదశ జ్యోతిర్లింగ మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందదర్భంగా గురుస్వామి కమ్మరి భూపాలచారి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. జ్యోతిర్లింగ మహాపడిపూజ కార్యక్రమంలో భాగంగా శివునికి పంచామృతాలతో గంగాజలంతో అభిషేకాలు చేశారు. శివ భక్తులు చేసిన భజనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శివ స్వాములు కొండి యాదయ్య, రామకృష్ణ, నర్సింహులు, బాలరాజు. వెంకట్‌రాములు, బుగ్గయ్య, అంజి, హరిష్, హరిశ్వర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సేవాలాల్ మహారాజ్ పేరిట
# ఎల్‌బి స్టేడియంలో ప్రారంభమైన క్రికెట్ టోర్నమెంట్

సైఫాబాద్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: బంజారాల ఆరాధ్య దైవం శ్రీసేవాలాల్ మహారాజ్ 285వ జయంతిని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్సీ, టి-పిసిసి రాష్ట్ర నాయకుడు సభావత్ రాములునాయక్ చేపట్టిన సేవాలాల్ మహారాజ్ క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం ఉదయం ఎల్‌బి స్టేడియంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ పేరిట రాష్ట్రంలో తొలి సారిగా గిరిజన, లంబాడీ యువతకు క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామని చెప్పారు. శని, ఆది, సోమవారాల్లో ఈ టోర్నమెంట్ కొనసాగుతుందని, మొత్తం 16 జట్లు పాల్గొంటున్నాయని, విన్నర్‌కు లక్ష రూపాయలు, రన్నర్‌కు 50 వేల రూపాయలు నగదు బహుమతి ప్రదానం చేస్తామని, ప్రతి ఆటగాడికి సర్టిఫికేట్లు ప్రదానం చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో అన్ని రకాల క్రీడలను నిర్వహిస్తున్నామని చెప్పారు. సేవాలాల్ మహారాజ్ జయంతికి సిఎం రేవంత్‌రెడ్డి సెలవు దినాన్ని ప్రకటించడమే కాకుండా ఉత్సవాలకు ప్రతి ఏడాది ఇచ్చే కోటి రూపాయల నిధులను ఈ ఏడాది రెండు కోట్ల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.శ్రీకాంత్‌గౌడ్, రాజేందర్‌నాయక్, చిన్న శ్రీశైలంయాదవ్, వివిధ శాఖల అధికారులు మోహన్‌సింగ్, కాశీంరామ్‌నాయక్, వెంకట్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం



కంటోన్మెంట్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్తః కంటోన్మెంట్ బోయిన్‌పల్లి న్యూసిటీ కాలనీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం 22వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆలయ చైర్మన్ జంపన ప్రతాప్, ప్రెసిడెంట్ నారాయణ, సలహాదారుడు హరగపాల్‌ల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యుల ప్రత్యేక ఏర్పాట్లతో అంగరంగ వైభవంగా పండుగ వాతావరణంలో ప్రారంభం అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆలయ ప్రాంగణంతో పాటు ఆలయ పురవీధులను స్వాగత తోరణాలతో పాటు రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవతామూర్తులు యాగశాల ప్రవేశం, అగ్నిప్రతిష్ట, పూర్ణాహుతి, ధ్వజారోహణ లాంటి ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ కార్యాక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ దంపతులు, ఆలయ కార్యాదర్శి లక్ష్మణ్ కుటుంబ సభ్యులు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో బీజేపీ నాయకులు కంటోన్మెంట్ ఇంచార్జి శ్రీగణేస్, నరేష్, ఆలయ కమిటీ సభ్యులు జగన్నాథం, రాంమోహన్, సాంబశివరావు, నర్సింగ్‌రావు, పెంటారెడ్డి, యాదయ్య, హన్మంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలతో పేద వర్గాలకు మేలు జరుగుతుంది

**సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని**



ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని

బేగంపేట ఫిబ్రవరి 24,ప్రభాతవార్త : ఉచిత వైద్య శిభిరాలతో పేద,మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని,మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు.శనివారం రాంగోపాల్‌పేట డివి జన్ పరిధిలోని కళాసిగూడాలో మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని తలసాని రాంగోపాల్‌పేట మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణాగౌడ్‌తో కల్సి ప్రారం భించారు.ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ పేదలు అత్యధికంగా నివసించే బస్తీలలో ఇలాంటి శిభిరాలను మరిన్ని నిర్వహించాలని సూచించారు.వైద్య శిభిరంలోని ప్రతి కేంద్రం వద్దకు వెళ్లి అక్కడికి వచ్చిన వారిని తలసాని ఆప్యా యంగా పలుకరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్లు అత్తెల్లి అరుణా శ్రీనివాస్‌గౌడ్, మల్లిఖార్జున్‌గౌడ్,బీఆర్ఎస్ అద్యక్షులు అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్, శేఖర్‌గౌడ్, వేణు,శివ,వెంకటేష్,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రేపటినుంచి గచ్చిబౌలిలో ప్రోకబడ్డీ ప్లేఆఫ్స్ పోటీలు

హైదరాబాద్, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త: పికెఎల్ పదోసీజన్ ట్రోఫీ తదిపోరుకు సిద్దమైంది. పన్నెండు వారాల హోరాహోరి పోటీల తర్వాత లీగ్ దశలో అగ్రస్థానంలో నిలిచిన ఆరుజట్లు సోమవారం నుంచి హైదరాబాద్‌లో జరిగే ప్లేఆఫ్స్‌లో తలపడేందుకు సిద్దమయ్యాయి. హైదరాబాద్ గచ్చిబౌలిలోని జిఎంసీ బాలయోగి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో సోమవారం జరిగే రెండు ఎలిమినేటర్ మ్యాచ్‌లతో కబడ్డీ ఫీవర్ భాగ్యనగరాన్ని ఊపేయనుంది. పట్టిలో మూడోస్థానంలో నిలిచిన దబాంగ్ ఢిల్లీ కెసి ఎలిమినేటర్ 1 పోరులో ఆరోస్థానంలో ఉన్న పట్నా పైరేట్స్‌తో తలపడుతుంది. ఎలిమినేటరన 2లో నాలుగోస్థానంలోని గుజరాత్ జెయింట్స్ ఐదో స్థానం సాధించిన హర్యానా స్టీలర్స్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. ఈనాలుగు జట్లు ఈనెల 28,బుధవారం జరిగే సెమీఫైనల్స్‌లో చోటుకోసం నువ్వానేనా అన్నట్లు తలపడనున్నాయి. లీగ్‌దశలో సత్తాచాటిన పాయింట్ల పట్టికలో తొలిరెండుస్థానంలో నిలిచిన టేబుల్ టాపర్ పునేరి పల్టాన్, రెండోస్థానంలోని జైపూర్ పింక్ పాంథర్స్ ఇప్పటికే సెమీఫైనల్స్‌కు చేరుకున్నాయి. ఈమేరకు శనివారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లీగ్ కమిషనర్ అనుపమ్ గోస్వామి మ్యాచ్‌వివరాలను ఆయా జట్ల ఆటగాళ్లతో కలిసి వెల్లడించారు.

## మేడారం సమ్మక్క సారలమ్మకు నిలువెత్తు బంగారం
# సమర్పించిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : కూకట్‌పల్లి శాసన సభ్యులు మాధవరం కృష్ణారావు మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకుని 80 కేజీల నిలువెత్తు బంగారం (బెల్లం) తులాభారాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మేడారం సమ్మక్క సారలమ్మలను దర్శించుకోవడం ఆనవాయితిగా వస్తుందని, ఈ సంవత్సరం కూడా దర్శించుకోవడం జరిగిందన్నారు. అమ్మవారల కృపతో కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు జూపల్లి సత్యనారాయణ, దొడ్ల వెంకటేష్‌గౌడ్, నాయకులు మామిడాల రవీందర్‌రెడ్డి తదితరులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## ఘనంగా ఆంజనేయస్వామి ప్రధమ వార్షికోత్సవ వేడుకలు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

వివేకానంద నగర్ కాలనీ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : కూకట్‌పల్లి పాపారాయుడు నగర్ కాలనీలోని సంజీవ ఆంజనేయస్వామి ప్రధమ వార్షికోత్సవ ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ నాయకుడు, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శత్రువర్గ భయంకరుడు, రామభక్త పారాయణుడు, సౌమ్యుడు, బుద్ధి, బలం, ధైర్యం ఉన్న ఆంజనేయస్వామిని పూజించడం వల్ల సర్వ భయాలు తొలుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పోరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, వివేకానంద నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి, మాధాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్‌యాదవ్, పార్టీ నాయకులు ప్రసాద్, పోతుల రాజేందర్, కాశినాథ్ యాదవ్, నర్సింగరావు, భాస్కర్‌రెడ్డి, వెంకటరావు, భాస్కరరావు, దేవేందర్‌రావు, తిరుపతిరావు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నదానం



చిక్కడపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: మాఘపూర్ణిమ సందర్భంగా శనివారం గాంధీనగర్ డివిజన్‌లోని అశోక్‌నగర్ స్ట్రీట్‌నెంబర్-6లో రేణుక ఎల్లమ్మ దేవాలయంలో వద్ద బిజెపి డివిజన్ నేత హనుమంతు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని బిజెపి ముషీరాబాద్ నియోజకవర్గం అభ్యర్థి పూస రాజు, బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్సవంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో బిజెపి నేతలు నవీన్‌కుమార్, రవికుమార్, స్థానికులు శకుంతల, డి.కె.శ్రీనివాస్, సాయి వరుణ్ పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న కాలేరు వెంకటేష్, విజయ్‌కుమార్‌గౌడ్

## 116 మందికి కళ్యాణలక్ష్మీ, షాదీముబాకర్ చెక్కుల పంపిణీ

హైదరాబాద్, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త: అంబర్‌పేట్ నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శనివారం పలువురు లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈమేరకు శనివారం అంబర్‌పేట్ ఎమ్మార్వో కార్యాలయంలో కార్పొరేటర్లు విజయ్‌కుమార్‌గౌడ్, పద్మ వెంకట్‌రెడ్డి, అమృతలతో కలిసి 11మంది లబ్దిదారులకు 1.6కోట్ల చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో అంబర్‌పేట్ ఎమ్మార్వో వీరాబాయి ,డిప్యూటీ ఎమ్మార్వో సయ్యద్ హాజీ, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా శ్యాంసుందర్



శ్యాంసుందర్‌కు నియామకపత్రం అందిస్తున్న రోహిన్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త: బంజారాహిల్స్ ఇందిరానగర్ బస్తీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చిన్నపట్ల శ్యాంసుందర్ గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈమేరకు శనివారం ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ సి.రోహిన్‌రెడ్డి శ్యాంసుందర్‌కు నియామకపత్రం అందజేశారు. ఈసందర్భంగా రోహిణ్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీకోసం కష్టపడే కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ గుర్తిస్తూనే ఉంటుందని కార్యకర్తలకు ఎప్పటికీ అండగా నిలుస్తుందన్నారు. శ్యాంసుందర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గ్రేటర్ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు సిఎం రేవంత్‌రెడ్డి, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జునఖర్గే,రాహుల్‌గాంధీలకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు ఉన్నత చదువులు చదివి దేశానికి, రాష్టానికి సేవలందించాలి

**రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ తనయుడు కోవ రాహుల్**

చిక్కడపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: విద్యార్థులు ఉన్నత చదువులు చదివి దేశానికి,రాష్టానికి సేవలందించాలని బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ తనయుడు కోవ రాహుల్ పేర్కొన్నారు. శనివారం చిక్కడపల్లిలోని అభ్యుదయ ఉన్నత పాఠశాలలో సామాజికవేత్త దోనేటి సత్యంతో కలిసి తూఫాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం జరిగింది. నేటితరం యువత ఉద్యోగం, సంపాదనతో పాటు సమాజహిత కార్యక్రమాల్లో పాల్గొనడం మంచి సంప్రదాయమని జరిగింది. ఫౌండేషన్ అధ్యక్షుడు డి.బాలకృష్ణ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో అభ్యుదయ హైస్కూల్ ప్రిన్సిపాల్ శైలజ, చిలుకూరి లలిత, తాడేపల్లి శ్రీనివాస్, బిజెపి ఓబీసీ నాయకులు తొలుపునూరి రమేష్ గౌడ్, లక్ష్మీనారాయణ(బంటి), రవీందర్‌గౌడ్, పిల్లల కుటుంబ సభ్యులు, స్కూల్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కార్మికులకు చీరలు పంపిణీ




హైదర్షాకోట్‌లో పని చేస్తున్న మహిళా పారిశుద్య కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న కార్పోరేటర్ పుష్ప శ్రీనివాస్‌రెడ్డి

నార్సింగి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : హైదర్షాకోట్‌లో పారిశుద్య కార్మికులుగా పని చేస్తున్న మహిళా కార్మికులకు శనివారం కార్పోరేటర్ పుష్ప శ్రీనివాస్‌రెడ్డి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండ,వాన, చలిలను లెక్క చేయకుండా పారిశుద్య కార్మికులు పని చేయడం వల్లనే మన ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటున్నాయన్నారు. వారు ఒక్క వారం రోజుల పాటు పనిని మానేస్తే మన ఇళ్ల పరిసరాలన్నీ, వీధులు, రోడ్లన్నీ దుర్గంధంతో నిండిపోతాయన్నారు. సకాలంలో నీరు, కరెంటు సరఫరా లేక పోవడంతో మనమంతా తీవ్ర ఇబ్బందులు పడుతామన్నారు. కార్మికులను చిన్న చూపు చూడవద్దని, వారిని గౌరవించడం నేర్చుకోవాలని పుష్పారెడ్డి సూచించారు. పారిశుద్య కార్మికులకు చీరలు ఇవ్వడం వలన చాలా సతోషం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకుడు టింకురెడ్డి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీభవాని లింగేశ్వరాలయంలో అన్నదానం

కంటోన్మెంట్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్తః శనివారం పౌర్ణమి సందర్భంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వార్డు 6 తాడ్‌బండ్ తవాయిపూరలో శ్రీభవాని లింగేశ్వర స్వామి దేవాలయంలో అన్నదాన కార్యాక్రమం జరిగింది. ఈ కార్యాక్రమంలో ముఖ్యఅతిథిగా కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. శివారెడ్డి, టింకు, సంజయ్, మధు, ప్రవీన్, చిన్న తదితరులు పాల్గొన్నారు.



ఈస్ట్ మారేడుపల్లిలో ఈశ్వరిబాయి వర్థంతి సందర్భంగా ఆమె విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఆర్‌పిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మహేష్‌బాబు

## షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ చొరవతో అధికారులకు ఓరియంటేషన్ శిక్షణ తరగతులు

**పాల్గొన్న సీనియర్ ఐఏఎస్ అధికారులు శశాంక్ గోయల్, శ్రీధర్, రాహుల్ బొజ్జ**



హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : హాస్టల్ విద్యార్థులకు ఆత్మవిశ్వాసము, చైతన్యమే కొండంత అండ అని సైకాలజీ ప్రొఫెసర్లు అన్నారు. ఇటీవల సంక్షేమ గృహాలలో జరుగుతున్న వరస సంఘటనలపై డాక్టర్ మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ ప్రాంగణంలో షెడ్యూల్ కులాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్.శ్రీధర్ సూచన మేరకు షెడ్యూల్ కులాల అభివృద్ధిశాఖ అధికారులకు ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎంసిఆర్‌హెచ్‌ఆర్డి డైరెక్టర్ జనరల్, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శశాంక్ గోయల్ మాట్లాడుతూ ఓరియంటల్ శిక్షణ తరగతులు హాస్టల్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. హాస్టల్ విద్యార్థులకు మానసిక దృఢత్వాన్ని పెంపొందించేందుకు ఒకరోజు శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడాన్ని సాంఘిక సంక్షేమశాఖ అధికారులను అభినందించారు. జిల్లా అధికారులకు జరిగిన ఓరియంటేషన్ శిక్షణ తరగతుల తీరుపట్ల షెడ్యూల్ కులాల అభివృద్ధిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ ఎన్.శ్రీధర్, కమీషనర్ రాహుల్ బొజ్జ సంతృప్తి వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగం అంతా విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ఉండి వారి బాగోగులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. జిల్లా స్థాయిలో వసతి గృహ సంక్షేమ అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులను సమన్వయ పరిచే విధంగా శిక్షణ తరగతులను నిర్వహించాలని జిల్లా అధికారులను కోరారు. హాస్టల్ విద్యార్థుల విద్య, వైద్యం, ఆరోగ్య సమస్యల విషయంలో ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అడిషనల్ డైరెక్టర్ డి.ఉమాదేవి, జాయింట్ డైరెక్టర్ బి.శ్రీనివాస్‌రెడ్డిలు శిక్షణ తరగతులను ఉద్దేశించి సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యాలయ అధికారులు, సిబ్బంది, తెలంగాణలోని 33 జిల్లా, సహాయ సంక్షేమ, వసతి గృహ సంక్షేమ అధికారులు దాదాపు 100మంది తరగతులకు హాజరయ్యారు. జాయింట్ డైరెక్టర్ బి.శ్రీనివాస్‌రెడ్డి వందన సమర్పణతో అధికారులు ఆసక్తిగా శిక్షణ తరగతులలో పాల్గొనడం మరో విశేషం.

## ఆరోగ్య పరిరక్షణ ఆహార నియమాలే కీలకం



ఎంఎంఎస్ పాఠశాల విద్యార్థులు రూపొందించిన ఫుడ్‌ఫెస్టివల్‌లో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరిరావు, కరస్పాండెంట్ సయ్యద్ ఇమ్రాన్, కో-ఆప్షన్ సయ్యద్ రషీద్ తదితరులు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : విద్యార్థిదశ నుండే ఆరోగ్య పరిరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహణ కీలకమని గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరిరావు అన్నారు. శనివారం ప్రకాశంపంతులునగర్ ఎంఎంఎస్ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన ఫుడ్‌ఫెస్టివల్‌కు ఆయన పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ ఇమ్రాన్‌తో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఆహార నియమ, నిబంధల విషయాన్ని తెలియజెప్పటం ద్వారా మంచి విషయాలను తెలియజేసినట్లు అవుతుందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ ఇమ్రాన్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థుల్లో అన్ని విషయాలతో పూర్తి అవగాహణ కల్పించేందుకు కొత్తకొత్త కార్యక్రమాలతో ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ అధ్యక్షులు దొండేటి విజయరామిరెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాల్‌రాజ్, మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెట్స్ అసోసియేషన్ (ట్రస్మా)అధ్యక్షులు రామేశ్వర్‌రెడ్డి, శ్రీసాయి విద్యానికేతన్ హైస్కూల్ కరస్పాండెంట్ ఆంజనేయులు, బ్రైట్ హైస్కూల్ కరస్పాండెంట్ వినోద్‌జాదవ్, మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రషీద్, టిఆర్ఎస్ నాయకులు సుంకరి శివ ముదిరాజ్, సాజిద్, ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు. అనంతరం అతిథులకు ఎంఎంఎస్ పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ ఇమ్రాన్ శాలువాలతో సత్కరించారు.

## సంత్‌సేవాలాల్ మహారాజ్ జీవితం స్ఫూర్తిదాయకం

**ఎమ్మెల్యే ముఠాగోపాల్**



ప్రసంగిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: సంత్‌సేవాలాల్ మహారాజ్ జీవితం స్ఫూర్తిదాయకం అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. సేవాలాల్ సేన గ్రేటర్ అధ్యక్షుడు కల్యాణ్‌నాయక్ ఆధ్వర్యంలో శనివారం బాగ్‌లింగంపల్లి లంబాడితండలో బంజారాల ఆరాధ్యదైవం సద్గురు సంత్‌సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలు జరిగాయి. ముఖ్యఅతిథిగా ముఠాగోపాల్, బిఆర్ఎస్‌యువనేత ముఠాజయసింహ్, సేవాలాల్ సేన వ్యవస్థాపకుడు భూక్య సంజీవ్‌నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబునాయక్ హాజరై సేవాలాల్ సేవలను కొనియాడారు. గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం లంబాడితండాలను గ్రామపంచాయితీలుగా గుర్తించి వారి సంక్షేమాభివృద్ధికి చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ బిక్షునాయక్, రఘురామ్‌రాథోడ్, రేఖానాయక్, దేవేందర్‌నాయక్, హోబినాయక్, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు
# నిర్వహించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని పాపారాయుడు నగర్‌లో గల శ్రీ సంజీవని ఆంజనేయ స్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవంలో శ్రీ సంజీవని ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీసీతారామచంద్ర స్వామి వార్ల కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావును శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకే వేదిక పై 300 మంది గంటపాటు ఎలక్ట్రానిక్ కీబోర్డు వాయించి ఏసియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు



ఏసియా బుక్ ఆఫ్ రికార్డు సర్టిఫికెట్లతో చిన్నారులు

తార్నాక, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: ఒకే వేదిక పై 300 మంది విద్యార్థులు గంటపాటు ఎలక్ట్రానిక్ కీబోర్డు వాయించి పాటలు పాడటంతో ఏసియా బుక్ ఆఫ్ రికార్డులో చొటుదక్కించుకున్నారు. యషువా బెత్ హల్లెల్ మినిస్ట్రీస్ విజయవాడ ఆద్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఈ ఫీట్ సెయింట్ థామస్ చర్చ్ వేదిక అయ్యింది. ఈ ఫీట్ ను ప్రత్యక్షంగా చూసిన ఏసియా బుక్ ఆఫ్ రికార్డు వారు వారికి చోటు కల్పిస్తున్నట్లు పేర్కొంటూ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా హల్లెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు ఆగస్టీన్ దండింగి మాట్లాడుతూ నేడు పిల్లలు వీడియోగేమ్స్, సెల్‌ఫోన్ల బారిన పడకుండా ఉండేందుకు తమ ప్రయత్నంగా ఉచితంగా ఆన్‌లైన్‌లో మ్యూజిక్‌లో శిక్షణనిస్తూ పాటలు నేర్పుతున్నామని చెప్పారు. తాము స్థాపించిన శిక్షణ స్కూల్లో 4000 వేల మందికి పైగా శిక్షణనిచ్చినట్లు చెప్పారు. న్యాయ నిర్ణేత డా. వసుధ అశోక్ పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ హెప్సీబా అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో శైనీ, శ్రీకాంత్ దేవ్, ఎజ్రా శాస్త్రీ, దుష్యంత్, జాన్ విలియమ్స్, డెబొరా, కళ్యాణి, సునిల్‌తో పాటు చిన్నారుల తల్లి,తండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోకాపేట్‌లో
# నేడు మల్లన్న కల్యాణోత్సవం

నార్సింగి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : గండిపేట మండలంలోని కోకాపేట్‌లో నేడు మల్లన్న కళ్యాణ మహోత్స వేడుకలు జరుపుతున్నామని యాదవ సంఘం ప్రతినిధి, బిజెపి నార్సింగి మున్సిపల్ అధ్యక్షులు చిక్కిరి బిక్షపతి యాదవ్ తెలిపారు. కోకాపేట్ పుర ప్రముఖులు, యాదవ సంఘంల ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ బ్రమరాంభ క్యాతమ్మ మల్లిఖార్జున స్వామి కళ్యాణోత్సవంను వేద పండితుల మంత్రోచ్చరణలు, మంగళ వాయిద్యాల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆదివారం గంగతెప్ప, అభిషేకం, ఊరేగింపు, జాతర వంటి మహోత్సవాలు జరుగుతాయని, సోమవారం సాదమ్మ అమ్మవారి బోనాల వేడుకలుంటాయని వివరించారు. ఈ వేడుకల్లో భారీ ఎత్తున భక్తజనం పాల్గొని స్వామివారి కరుణా,కటాక్షాలకు పాత్రులు కావాలని బిక్షపతి యాదవ్ కోరారు.

## వైభవోపేతం సద్గురు శ్రీత్యాగరాజ స్వామివారి సంగీత ఆరాధనోత్సవం



కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపక బృందం

మెహిదీపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషాసాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో గుడిమల్కాపూర్‌లోని శ్రీఅన్నమాచార్య ప్రభుత్వ సంగీత నృత్యకళాశాల సౌజన్యంతో సద్గురు శ్రీత్యాగరాజ స్వామివారి సంగీత ఆరాధనోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి పంచరత్న కీర్తనల గోష్టిగానం నిర్వహించి ఆహుతులను అలరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.వి.రమణమూర్తి, రామ్‌కోఠి త్యాగరాజ ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగ ముతాలిక్, అధ్యాపకులు లావణ్యలత, వాసాగోపినాద రావు, రమణమూర్తి, రాజగోపాలాచారి, జయకుమారాచార్య, జైకిషన్, సి.నాగేశ్వర్‌రావులతో పాటు పలువురు సంగీత అభిమానులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి ఎస్టీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రవినాయక్ నేనావత్



తార్నాక, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: బీజేపీ ఎస్టీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రవినాయక్ నేనావత్ నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి ఉమా శంకర్, ఎస్టీమోర్చ రాష్ట్ర అధ్యక్షుడు డా.కళ్యాణ్ నాయక్ ఉత్తర్వులను జారీ చేశారు. మూడో సారి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తనను నియమించేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌రావులకు కృతజ్ఞతలన్నారు. గిరిజనుల హక్కుల సాధన కోసం కృషి చేస్తానని చెప్పారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని చెప్పారు.

## బాల్‌మెన్ పోటీలలో అంబేద్కర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

చిక్కడపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: ఉస్మానియా విశ్వవిద్యాలయం కాలెజియేట్ బాల్‌మెన్(నెట్‌బాల్) ఛాంపియన్ షిప్ పోటీలలో శనివారం బాగ్‌లింగంపల్లి కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. కాచిగూడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో అవంతి కళాశాల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన పోటీలలో విజేతలుగా నిలిచిన జట్టుకు బహుమతులు అందించారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాల విద్యార్థులు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో తలపడి 6-5 తేడాతో విజయం సాధించారు. బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల టోర్నమెంట్ కార్యదర్శి డాక్టర్ కె.కృష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఎస్.సోమేశ్వర్, ఫిజికల్ డైరెక్టర్ జె.శ్రావణ్ పాల్గొన్నారు. నెట్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు ప్రోత్సహించి సహకరించిన యాజమాన్యానికి, డైరెక్టర్, ప్రిన్సిపాల్స్, అడ్మిన్ ఆఫీసర్లకు విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## యోగ, ధ్యానం ద్వారా దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం పొందవచ్చు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: యోగ, ధ్యానం ద్వారా దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం పొందవచ్చని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్యపార్కులో వాకర్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ ఆధ్వర్యంలో యోగా, సహజ వైద్య చికిత్స అవగాహన సదస్సు క్లబ్ ప్రధాన కార్యదర్శి బి.వెంకటస్వామి ఆధ్వర్యంలో జరిగింది.



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న గూడూరు శ్రీనివాస్‌రెడ్డి

## ఘనంగా కొనసాగుతున్న లక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు

**కడ్తాల్,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని చెన్నకేశవ ఆలయంలో కొలువై ఉన్న శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి వారి బ్రహ్మోత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు శనివారం అర్చకుల మంత్రోచ్చరణలు, లలితా సహస్రనామ స్తోత్ర పారాయణం, కుంకుమార్చన పూజలు హోమ కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాలను పురస్కరించుకుని, భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారిని దర్శించుకుని పూజలు జరిపారు. కార్యక్రమంలో జిల్లా ఎంపిటిసిల సంఘం గౌరవ అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మాలే మల్లేష్‌గౌడ్, బ్రహ్మాచారి, ఉత్సవ కమిటి ఛైర్మన్ వేణుగోపాల్, వేద పండితులు వెంకటేశ్వర శర్మ, అర్చకులు శ్రీధరన, శ్రీమన్నారాయణ, మహిళా భక్తులు పాల్గొన్నారు.

### వరి పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారి



వరి పంటలను పరిశీలిస్తున్న మండల వ్యవసాయ అధికారి శ్రీలత

**కడ్తాల్,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** కడ్తాల్ మండలం చల్లంపల్లి గ్రామంలో శనివారం మండల వ్యవసాయ అధికారి ఎ.శ్రీలత రైతులతో కలిసి వరిపంటను పరిశీలించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో కాండం తొలుచు పురుగు ఆకు ఎండు తెగులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కావున రైతులు వరి పంటలో కాండం తొలు పురుగు నివారణకు క్లోరాంత్రనిలిప్రోల్ గుళికలు ఎకరానికి నాలుగు కిలోలు చల్లాలి. వరి పంటలో ఆకు ఎండు తెగులు కాపారాక్సి క్లోరైడ్ 600 గ్రాములు+అగ్రోమైసిన్ లేదా ప్లాంటోమైసిన్ 60 గ్రాములు కలిపి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎ.శ్రీలత, వ్యవసాయ విస్తరణాధికారి రమణ, రైతులు పోలోజు కృష్ణాచారి, బందరి నర్సింహా, కమ్మరి బ్రహ్మాచారి పాల్గొన్నారు.

## భూమాత పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### సిజిఆర్ సంస్థ అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న సిజిఆర్ సంస్థ అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి

**కడ్తాల్,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ, తెలంగాణ పాఠశాల విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన లీడ్ ఎర్త్ లీడర్స్ మూడు రోజుల శిక్షణ కార్యక్రమం కడ్తాల్ మండలం అనుమసుపల్లి గ్రామంలో ది ఎర్త్ సెంటర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాకు చెందిన 130 మంది విద్యార్థులు, మహబూబ్‌నగర్ జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు, నారాయణపేట అధికారి భానుప్రకాష్, సభ్యులు వెంకట్‌రెడ్డి, ఈడి మదుసూదన్‌రెడ్డి, రమేష్‌రావులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా సిజిఆర్ సంస్థ అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భూమాత సంరక్షణ కోసం ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా పట్టు విడవక దృఢ నిశ్చయంతో పుడమి తల్లిని రక్షించుకునే మార్గంలో విద్యార్థులు జీవిత పర్యంతం కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్నేహ కొప్పుల (ఆర్గానిక్ ఫర్మింగ్, బొమ్మశెట్టి సునందా, (నాచురల్ ఫర్మింగ్), డా. హరి సర్వోత్తమన్న, ప్రొ॥ ఇన్ జియోలనిస్ట్, ఝూర్ణ అసిస్టెంట్ ప్రొ॥ ఎన్ఐఎన్, శ్రీదేవి వేస్ట్ మేనేజ్‌మెంట్, వర్ధన్‌రెడ్డి, మొక్కల నిపుణులు, సిజిఆర్ పర్యావరణ సంస్థ వ్యవస్థాపకులు కోర్పోలు లక్ష్మారెడ్డి, పర్యావరణ శాస్త్రవేత్త ఉమామహేశ్వర్‌రెడ్డి, పర్యావరణ శాస్త్రవేత్త, బాలచైతన్య కేంద్రాల నిర్వాహకులు రజనీకాంత్, ఉపాధ్యాయులు మల్లేష్, బాలరాజు, నరసింహులు, మాధవి, యమున, జయప్రద, సిజిఆర్ ప్రతినిధులు వెంకటేష్, బీరేష్,లక్ష్మి ప్రసన్న, నగేష్, సుష్మ పాల్గొన్నారు.

## అయోధ్యకు తరలిన బిజెపి నాయకులు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** అయోధ్యలో కొలువుదీరిన బాలరాముని దర్శనానికి ఘట్‌కేసర్ నుంచి బిజెపి నాయకులు తరలివెళ్లారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు విప్పర్ల హనుమాన్ ఆధ్వర్యంలో 30 మంది కార్యకర్తలు అయోధ్యకు బయలుదేరారు. గుండ్ల రామతీర్థ, చుక్కల రవిశంకర్, బద్దం హరికృష్ణ, గడిల శశికాంత్‌రెడ్డి, అంకం చంద్రకాంత్‌యాదవ్, పైళ్ల శ్రీధర్‌రెడ్డి, పొట్లచెరువు సుమిత్, పెద్దబొయిన సాయికృష్ణ, గుండ్ల సిద్దార్థ, మెడబొయిన నరేష్, కొమ్మిడి జైపాల్‌రెడ్డి, బట్టి పవన్‌దేవ్ గౌడ్, యాశ్పాల్ గిరి, బి.సాయిబాబుచారి, డి.కృష్ణమాచారి, రవ్వ శరత్‌బాబు, రామిడి కరుణాకర్‌రెడ్డి, పోలీస్‌పటేల్ అనిల్‌కుమార్, చినంగిని శివకుమార్, పెద్దబొయిన సాయికుమార్, దీపక్ ఓం ప్రకాష్‌వ్యాస్, గోపాల్‌తివారీ, మోరె అమర్‌నాథ్, మన్నె దయాకర్, మదిరె శ్రీకాంత్, గోళ్ల సురేందర్, మట్లాబ్ కుమార్ ప్రధాన్‌లు అయోధ్యకు వెళ్లారు.

### విద్యుత్ సమస్యలపై సిబ్బందికి తెలియజేయాలి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** విద్యుత్ సమస్యలపై సిబ్బందికి సమాచారం ఇవ్వాలని ఘట్‌కేసర్ ఏఇ సతీష్‌కుమార్ తెలిపారు. కరెంట్ సరఫరాలో లోపాలు, ట్రాన్స్‌ఫార్మర్లలో పూజులు వేయడం, అత్యవసర పరిస్థితిలో లైన్ స్నాపింగ్, స్తంభాల ధ్వంస ం, డిటిఆర్ ఫైర్ క్యాచింగ్ వంటి సమస్యలు ఉత్పన్నమైనప్పుడు నిర్ణీత సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ఉపకేంద్రం ఏఈ సతీష్ కుమార్ (9440813178), సబ్‌ఇంజనీర్ ప్రసన్న అంజనేయులు (9963929291,)సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్ సి.ప్రతాప్‌రెడ్డి (9391156732)కి సంబంధించి ఏఈ సతీష్‌కుమార్ సూచించారు.



జనగాం పెద్ద ఖానల్ వద్ద కల్వర్టును ఢీకొన్న బస్సు

## తప్పిన పెను ప్రమాదం ..

### ఆటోను తప్పించబోయి కల్వర్టును ఢీకొన్న ఆర్‌టిసి బస్సు

**పెద్దేముల్, పిబ్రవరి 24, ప్రభాతవార్త:** ఆటోను తప్పించబోయి కల్వర్టును ఆర్‌టిసి బస్సు ఢీకొన్న సంఘటన పెద్దేముల్ మండల కేంద్రం సమీపంలోని జనగాం మలుపు వద్ద శనివారం చోటుచేసుకుంది. ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం...తాండూరు డీపోకు చెందిన ఆర్‌టిసి బస్సు ఏపి 29 జడ్ 3890 మోమిన్‌పేట్ నుంచి తాండూరుకు తిరిగి వస్తుండగా పెద్దేముల్ నుంచి ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి పక్కనే ఉన్న కోటపల్లిప్రాజెక్టు కెనాల్ (జనగాం పెద్ద ఖానల్) వద్ద కల్వర్టును ఢీకొట్టింది. కల్వర్టు గోడ అడ్డుగా ఉండటంతో ఏలాంటి ప్రమాదం సంభవించలేదు. బస్సులోసుమారు 40 మంది వరకు ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు.ఎవరికి ఎలాంటి ప్రమాదం సంభవించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## శ్రీశైలానికి బయలుదేరిన శివస్వాములు

### మానవత్వానికి మించిన మతం లేదు

### పండ్లు పంపిణీ చేసిన తోళ్ళ రహీం కుటుంబ సభ్యులు



శివస్వాములకు పండ్లు పంపిణీ చేస్తున్న రహీం కుటుంబ సభ్యులు

**పెద్దేముల్, పిబ్రవరి 24, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలం హన్మాపూర్ గ్రామానికి చెందిన శివస్వాములు శనివారం శ్రీశైలానికి బయలుదేరారు. హన్మాపూర్‌కు చెందిన గురుస్వామి లొంకనర్సిములు అధ్వర్యంలో సుమారు 150 మంది శ్రీశైలానికి బయలుదేరారు. ఈ క్రమంలో ఎప్పటి మాదిరిగానేతాండూరు ప్రాంతానికి చెందిన తోళ్ళ రహీం కుటుంబ సభ్యులు శివస్వాములకు పండ్లు పంపిణీ చేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్బంగా లొంక నర్సిములు మాట్లాడుతూ సృష్టిలో మానవత్వానికి మించిన మతంలేదని అందుకు ఉదహరణ రహీం కుటుంబ సభ్యులేనని అన్నారు. మానవత్వం లేని మతం రాణించదని, మతాలన్ని మానవత్వాన్ని కలిగియుండాలని అన్నారు. ప్రతియేటా లొంక నర్సిములు అధ్వర్యంలో తన స్వంతఖర్చులతో శివస్వాముల ను, గ్రామస్థులను శ్రీశైలానికి తీసుకెళ్ళడం అభినందనీయమని పలువురు లొంక నర్సిములును కొనియాడారు.

## రావిర్యాలలో స్వయం పరిపాలన దినోత్సవం



విద్యార్థులతో ఉపాధ్యాయులు

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 24,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని రావిర్యాల ప్రాధమికోన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవరించారు. ప్రధానోపాధ్యయురాలుగా దివ్యశ్రీ, ఎంఈఓగా శ్రీవర్ధన్‌లు వ్యవహరించారు. వీరితో పాటు మరికొంత మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. విద్యార్థులు తమ పోటి విద్యార్థులకు పాఠాలు భోదించి తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు. భాగ్యలక్ష్మీ, రాములు, శివాజి, అరుణ భాస్కర్, నీల నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివస్వాముల మెట్లపూజ



పూజా కార్యక్రమం నిర్వహిస్తున్న శివస్వాములు

**దౌల్తాబాద్,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:** దౌల్తాబాద్ మండల కేంద్రంలో శివస్వాములు శనివారంరోజు ఘనంగా మెట్లపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం నుండి భలభీమాసేన దేవాలయం వరకు శివనామస్మరణతో శివస్వాములు ఊరేగింపు చేశారు. అనంతరం శివస్వాములు మెట్లపూజ కార్యక్రమాన్ని నిర్వహించి కురుమూర్తి అప్పంపల్లి కళాబృందం వారిచే ఆట పాటలతో భజనలు చేస్తూ స్వామి వారికీ నైవేద్యాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో మండల శివస్వాములు,గ్రామస్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బస్తీ దావాఖానలో మెడికల్ ఆఫీసర్స్ ఖాళీ పోస్టుల భర్తీకి 26న వాక్ ఇన్ ఇంటర్వ్యూలు

### జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని బస్తీ దావాఖానలో మెడికల్ ఆఫీసర్స్ ఖాళీ పోస్టులకు కాంట్రాక్టు పద్ధతిన వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా భర్తీ చేయటానికి అర్హత కల్గిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించటం జరుగుతుందని మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాధస్వామి పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగ బస్తీదావాఖానల్లో 11మెడికల్ ఆఫీసర్స్ పోస్టులు ఖాళీ ఉన్నందున కాంట్రాక్టు పద్దతిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూల ద్వార భర్తీ చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. 18నుంచి 44సంవత్సరాలలోపు వారు ఉండాలన్నారు. ఈ నెల 26వ తేదీన మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో 26న సోమవారం మధ్యాహ్నం 2.30గంటల నుంచి జరిగే వాక్ ఇన్ ఇంటర్వ్యూలకు ఆసక్తి కల వారు హాజరు కావాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో సంప్రదించవచ్చు.

## రేపు తైబజార్ బహిరంగవేలం పాట

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** ఈనెల 26న చౌదరిగూడలో తైబజార్ బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు గ్రామ ప్రత్యేకాధికారి సాంబశివరావు, గ్రామకార్యదర్శి శశికుమార్‌లు ఒక ప్రకటనలో తెలిపారు.ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉదయం 11:30 గంటలకు తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018 సెక్షన్ 260 (డి) ద్వారా తైబజార్ వసూలు చేసుకునే హక్కును సెక్షన్ 43(5)(9) కింద నిబంధనల ప్రకారం తైబజార్ బహిరంగ వేలం జరుగుతుందన్నారు. వేలంలో పాల్గొనే వారు ఈనెల 22 నుంచి 26వ తేదీ సోమవారం ఉదయం 9 గంటల వరకు రూ.5,000లు డిపాజిట్ పంచాయతీ కార్యదర్శికి ఇచ్చి రశీదు పొందాలని, వేలంలో పాల్గొనే వారు గ్రామపంచాయతాకి ఏలాంటి బాకీదారులై ఉండరాదని, వేలంలో చెల్లించిన డబ్బులు తిరిగి వాపసు ఇవ్వబడవని తెలిపారు. కాంట్రాక్ట్ కాలపరిమితి తేదీ: 01-04-2024 నుంచి 31-03-2025 వరకు ఉంటుందని, పాటదారుడు పాటపాడిన రోజున అగ్రిమెంట్ వ్రాసి ఇచ్చిన మొత్తం వేలము తాలుకా రుపాయలలో నుంచి 50 శాతం ధనమును వెంటనే గ్రామపంచాయతీకి చెల్లించాలనా న్నరు. పాటదారుడు తైబజార్ నిర్వహణ అనుమతి పత్ర ం పొందాలని 50 శాతం డబ్బు పోను మిగిలిన డబ్బు (6) సమాన కిస్తుల వరకు అంతమగునని ప్రతినెలా వాయిదా 5వ తేది వరకు చెల్లించాలని తెలిపారు. సకాలంలో చెల్లించకుంటే నోటీసు ఇవ్వకుండానే కాంట్రాక్ట్ మిగతా కాలానికి రద్దు పరచి తిరిగి వేలం వేయడుతుందని దీనికి అయ్యే ఖర్చు అదే పాటదారు నుంచి వసూలు చేచడబడుతుందన్నారు. పాటదారు 6 బ్యాంకు చెక్కులను గ్రామపంచాయతీకి సమర్పించాల్సి ఉంటుందని, ప్రతి మంగళ, శుక్రవారం వారాంతపు సంతలలో స్టాల్‌నకు రూ.20లు చొప్పున మాత్రమే వసూలు చేయాలని పేర్కొన్నారు. కరోనా, ఒమిక్రాన్, ప్రకృతి వైపరీత్యాలు, బంద్‌లకు కోల్పోయిన సంత వారాలకు ఏలాంటి పొడగింపు గాని నష్ట పరిహారం ఇవ్వబడని స్పష్టం చేశారు. తైబజార్‌ను ఏలాంటి కారణం చేత నిలిపివేయడానికి, రద్దు పరచుటకు గ్రామపంచాయతీకి పూర్తి అధికారం ఉందని ఈనిబంధనలను అంగీకరించే వారు మాత్రమే వేలంలో పాల్గొనాలని వారు ఇతర వివరాలకు సెల్ 8985928955 కు సంప్రదించాలని తెలిపారు.

## ప్రముఖులకు తహసీల్దార్ కార్యాలయంలో సన్మానాలు



తూంకుంట మున్సిపాల్టీ నూతన కమిషనర్ వెంకట గోపాల్‌ను సన్మానించిన మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు,పాల్గొన్న కౌన్సిలర్లు, నాయకులు



శామీర్‌పేట మండల తహసీల్దార్ యాదగిరిరెడ్డిని సన్మానించిన మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు,పాల్గొన్న కౌన్సిలర్లు, నాయకులు

**శామీర్‌పేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్‌ను తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, పలువురు కౌన్సిలర్లు, నాయకులు సన్మానించారు. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ కార్యాలయంలో నూతన కమిషనర్‌గా విచ్చేసి ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ వెంకట గోపాల్‌ను వారు సన్మానించారు. ఆయనను మర్యాదపూర్వకంగ స్వాగతించి శాలువాతో సత్కరించి సన్మానించారు. తూంకుంట మున్సిపాల్టీ అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తారని ఆశాభావంను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రాజేశ్వర్‌రావుతో పాటు కౌన్సిలర్లు కె.సురేశ్, టి.హరిబాబుగౌడ్, పి.నర్సింగ్‌రావుగౌడ్, నాయకులు పి.వీరారెడ్డి, ఆర్.భరత్‌సింగ్‌లు పాల్గొని కమిషనర్‌ను సన్మానించి అభినందనలు తెలియజేశారు.

### తహసీల్దార్‌ను కలిసి సన్మానించిన..చైర్మన్

శామీర్‌పేట మండల తహసీల్దార్‌గా యాదగిరిరెడ్డి ఇటీవల బాధ్యతలు చేపట్టటంతో తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, కౌన్సిలర్లు, నాయకులు సన్మానించారు. శనివారం శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయాన్ని వారు సందర్శించి నూతన తహసీల్దార్ యాదగిరిరెడ్డిని, మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, కౌన్సిలర్లు పి.నర్సింగ్‌రావుగౌడ్, కె.సురేశ్, టి.హరిబాబుగౌడ్, నాయకులు పి.వీరారెడ్డి, ఆర్.భరత్‌సింగ్, దేవరయాంజాల్ దేవాలయ చైర్మన్ పి.సుధాకర్‌రెడ్డి కలిసి సన్మానించి స్వాగతించి అభినందనలు తెలియజేశారు.

## రాజకీయాలకతీతంగా గ్రామాల అభివృద్ధి

### తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి



సిసి రోడ్డు నిర్మాణానికి శంకు స్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

**యాలాల ఫిబ్రవరి 24,ప్రభాతవార్త :** ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రేస్ ప్రభుత్వం పని చేస్తుందని తాండూరు శాసన సభ్యులు బుయ్యని మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు.రాజకీయాలకతీతంగా గ్రామాల్లో కనీస మౌళిక వసతులు కల్పిస్తూ పల్లెల రూపురేఖలు మారుస్తానని ఆయన హామీ ఇచ్చారు.సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రేస్ ప్రభుత్వ హాయంలో గ్రామాలు పట్టణాలకు తీసిపోకుండా అభివృద్ధి సాధిస్తోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.శనివారం యాలాల మండలంలోని ఎన్కెపల్లి,అగ్గనూర్, చెన్నారం, అక్కంపల్లి, జుంటుపల్లి,యాలాల,సగెంఖుర్దు, నాగసమందర్, పగిడియాల్, రాస్నం తదితర గ్రామల్లో చేపట్టే సిసి రోడ్ల నిర్మాణాలకు ఎమెమల్యే ముఖ్య అథితిగా హాజరై శంకు స్థాపన,గ్రామ పంచాయతీ భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్బంగ ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ ఎన్నికల మెనిఫేస్టోలో ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలు చేస్తోందన్నారు.ఇప్పటికే ఆరు గ్యారంటీల్లో నాలుగుపైగాఅమలు చేసిన ఘనత సిఎం రేవంత్‌రెడ్డికి దక్కిందని ఆయన చెప్పుకొచ్చారు.టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అన్యాయానికి గురైన నిరుద్యోగులనుఆదుకునేందుకు కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఉద్యోగ నోటిపికేషన్లు వేయడం హర్షనీయమన్నారు.గ్రూప్ వన్‌తో పాటు,త్వరలో మెగా డిఎస్సీ ప్రకటించి విద్యాభివృద్దిలో ముందుంటామన్నారు.గ్రామాల్లో దశల వారిగా అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు.అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూస్తానని ఆయన భరోసా ఇచ్చారు.అర్హులైన వారందరికీ ఇండ్లు,పించన్‌లు,రైతుబంధు తదితరల పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ,పిఎసిఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి,మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, భీమయ్య,వివిధ శాఖల అధికారులు, మాజీ,తాజా ప్రతినిధులు,కాంగ్రేస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



క్రీడా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న అధికారులు

## క్రీడా ప్రాంగణాన్ని సందర్శించిన అధికారులు

**బషీరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** గ్రామాలల్లో యువకులు ఆటలు ఆడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసింది. దీంలో భాగంగా బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామంలో 60 వేల రూపాయలతో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణంలో చెట్లు పుట్టలు పెరిగాయి. బషీరాబాద్ తహసీల్దార్ వెంకటేష్ ఆర్ఐ రాకేష్ కలిసి శ్మశాన కాటిక దంపింగ్ యార్డ్ క్రీడా ప్రాంగణాలను పరిశీలించారు. క్రీడా ప్రాంగణంలో చెట్టు పెరిగిపోవడంతో పంచాయతీ కార్యదర్శి నర్సింహా గౌడ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అడవిలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణానికి నిధులు వృథా చేశారని కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ సమాచారం.

## తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి



సమావేశంలో మాట్లాడుతున్న డిఈ రత్న ప్రసాద్

**ధారూర్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** ఎండాకాలం సమీపిస్తున్నందున గ్రామాలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని మిషన్ భగీరథ డిఈ రత్నంప్రసాద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపివో షఫీ ఉల్లాఖాన్ పంచాయతీ కార్యదర్శులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు ఎండలు అధికమవుతున్నందున నీటి సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది కాబట్టి అవసరాలమేరకు నీటిని సరఫరా చేయాలన్నారు. పైపులైన్లు బోర్ల మరమ్మతులకు చర్యలు తీసుకోవాలన్నారు. వాటర్‌మేన్ అప్రమత్తంగా ఉంటూ ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ రవి కుమార్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వరి సాగువిధానం, చీడపీడలు నివారణ చర్యలపై రైతులకు అవగాహన



రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

**తలకొండపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**

శనివారం రాంపూర్ గ్రామ రైతు వేదికలో వరి పంటపై రైతులకు సాగు విధానం మరియు చీడపీడలు నివారణ చర్యలపై రైతులకు వివరించడం జరిగింది. ముఖ్యంగా ఈ ఆసంగిలో ఈ మండలంలో 6000 ఎకరాల వరకు వరి పంట సాగు చేయడం జరిగింది. ఇప్పుడు ముఖ్యంగా వాతారవణ పరిస్థితులకు రాత్రి చలి ఉదయం ఉష్ణోగ్రత ఉండటం వలన వరిపంట కాండం తొలిచూ పురుగు గమనించడం జరిగింది. అదేవిధంగా సల్ఫర్ నష్టం పంట పొలాలలో గమనించడం జరిగినది. వీటి ముఖ్యంగా నివారణ చర్యలు వరి పంటలో నీరు తీసివేయడంఆరబెట్టడం వలన వారానికి రెండుసార్లు చేయాలి. ముఖ్యంగా వరి పంటలో ఎరువుల యజమాన్యం మూడు ధపాలుగా వేసుకోవాలి. కాంప్లెక్స్ ఎరువులు 2020 013 ఎరువులు వేయకూడదు. మొదటి దఫలో యూరియా డిఏపి పొటాష్ సమభాగాలుగా నాటిన పది రోజులలో వేయాలి. అదేవిధంగా కాండం తొలిచూపు గమనించినట్టయితే కార్పోఫిరాన్ ప్లెస్ మంకాబెబ్ ఎకరాకు 150 గ్రాములు వేసుకోవాలి. మరియు ఆగ్రోమిన్ మల్టీ న్యూట్రియంట్ ఫర్టిలైజర్250 గ్రామస్ఫర్ ఎకర్ ఏటిఎం వలన వీటిని నివారించవచ్చు. మరియు రైతుల పొలాలు పరిశీలించడం జరిగింది. హరి మోహన్‌రెడ్డి నరసింహ శ్రీనివాస్ చారి కృష్ణారెడ్డి మీసాల ఆంజనేయులు వెంకటేశం పాండురంగారెడ్డి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తెగుళ్ల నివారణ చర్యలు రైతులకు వివరించడం జరిగింది.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**బొంరాస్‌పేట్,ఫిబ్రవరి24,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల పరిధిలో పలుగ్రామాలలో నేడు విద్యుత్ అంతరాయం ఉంటుందని మండల విద్యుత్‌శాఖ ఎఈ నాగరాజు తెలిపారు. మండల పరిధిలోని 33/11 కొత్తూర్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో ఉన్న కొత్తూర్,వడిచర్ల, మహం తీపూర్, హనూమాన్ నాయక్‌తాండ, ఎనిమీదితాండ, లింగ్యానాయక్‌తాండ, జీడిగడ్డతాం డలలో 25వ తేది ఆదివారం ఉదయం 8గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ ఉపకేంద్రంలో మరమత్తుల కోసం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఈ విషయంలో విద్యుత్ వినియోగదారులు తమకు సహకరించాలని వారు కోరారు.

## నేడు పొన్నాల్‌లో గండి చిత్తారమ్మ, పెద్దమ్మల జాతర

**శామీర్‌పేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

పొన్నాల్ గ్రామ సమీపంలోని శ్రీగండి చిత్తారమ్మ, శ్రీపెద్దమ్మల జాతర ఆదివారం జరుగుతుందని పొన్నాల్ గ్రామ మాజీ సర్పంచు బత్తిని సుకన్యసత్యనారాయణగౌడ్ తెలిపారు. శామీర్‌పేట మండలంలోని పొన్నాల్ గ్రామానికి సుమారు 2కిలో మీటర్ల దూరంలో ఉన్న గండి చిత్తారమ్మ, పెద్దమ్మల దేవాలయం వద్ద జాతర జరుగుతుందని అన్నారు. శ్రీపటేకర్ గడ్డి రాజు ఆధ్వర్యంలో గండి చిత్తారమ్మ, పెద్దమ్మల జాతర జరుగుతుందని అన్నారు. గ్రామ పెద్దల, అందరి చేయూతతో ప్రతి ఏటా జాతర కొనసాగుతుందని అన్నారు. ఈ జాతర సందర్భంగ ఆలయంలో ప్రత్యేక పూజలు, అగ్నిగుండాలు తొక్కటం, బోనాల ఊరేగింపు, బండ్ల ఊరేగింపుల కార్యక్రమం జరుగనున్నట్లు తెలిపారు.

## సృజనాత్మకతను ప్రదర్శించేందుకు దక్ష దోహదం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేసేందుకు నిరంతరం కృషి చేయాలని మైక్రోసాఫ్ట్ సీనియర్ విశ్లేషకుడు మణికాంత్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో గత రెండురోజులుగా నిర్వహిస్తున్న దక్ష 3.0 కార్యక్రమం శనివారం సాయంత్రం ముగిసింది. ఏయూ ఆధ్వర్య ంలో నిర్వహించిన జాతీయ స్థాయి సాంకేతిక, సాంస్కృతి ఉత్సవంలో దేశంలోని 175 కళాశాలల నుంచి దాదాపు 5,000 మంది విద్యార్థులు ఈవెంట్లతో ఉత్సాహంగా పాల్గొన్నారు.